మద్యం షాపులు బంద్

అబిడ్స్, మే 10 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 11న సాయంత్రం 5 గంటల నుంచి 13న పోలింగ్ ముగిసే వరకు మద్యం షాపులను మూసివేయాలని ధూల్‌పేట్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు వ్యాపారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ అధికారి విజయ్ ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ నిబంధనల అమలులో భాగంగా వైన్స్, బార్‌షాపుల్లో ఆయన ఎస్ఐలు, సిబ్బందితో కలిసి తనిఖీలను నిర్వహించారు. మద్యం అమ్మకాలు జరిపినా, ఇతర మత్తు పదార్థాలను సేవించినా, కల్తీ ఉన్నా రవాణా చేసినా ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. నెల రోజులుగా 80 కేసులు నమోదు చేసి 161 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. 20 లీటర్ల నాటు సారా, 282 లీటర్ల అక్రమ మద్యం, 24 కిలోల గంజాయి,107 కిలోల నల్ల మందు గడ్డి(ఓపీయం పాప్పి స్ట్రా), 16,980 కిలోల నల్ల బెల్లం, 100 కిలోల పటికతో పాటు 8 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

పట్టుదలతో చదివితే సివిల్స్‌లో మంచి ర్యాంకు

మాట్లాడుతున్న పవన్ దత్త

చిక్కడపల్లి, మే 10 : పట్టుదలతో కృషి చేస్తే సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధిస్తారని పవన్ దత్త ఐఏఎస్ అన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్ష కోసం సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం అశోక్‌నగర్‌లో అమిగోస్ ఐఏఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం యూపీఎస్సీ ప్రిలిమ్స్‌పై ఉచిత సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పవన్ దత్త మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షకు హాజరు కావాలన్నారు. అమిగోస్ విద్యాసంస్థ డైరెక్టర్ ఎంఆర్ రెడ్డి, చీఫ్ మెంటార్ కల్యాణ్ పాల్గొన్నారు.

ఒక్కసారి ఎంపీగా అవకాశమివ్వండి..

- బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్
- ముస్లిం రిజర్వేషన్లను బీజేపీ రద్దు చేస్తామనడం రాజ్యాంగ విరుద్ధం
- ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి బోలక్‌పూర్‌లో ప్రచారం



బడే మనీదు వద్ద ముస్లింలను కలిసి కరపత్రాలను అందజేస్తున్న బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

కవాడిగూడ, మే 10: ఒక్కసారి ఎంపీగా అవకాశం ఇవ్వండి ఐదేండ్లు మీ వెన్నంటి ఉంటూ సేవచేస్తానని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం భోలక్‌పూర్‌లోని బడీ మసీదు వద్ద ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పార్థనలు ముగించుకొని మసీదు నుంచి బయటకు వచ్చిన ముస్లింలను కలిసి ఆలింగనం చేసుకొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ నాయకులు పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. నిజమైన పేదరికం ముస్లింలలోనే అధికంగా ఉన్నారని, రిజర్వేషన్‌లు తప్ప నిసరిగా వారికి ఉండాల్సిందేనని అన్నారు. ఐదేండ్లు అధికారంలో ఉన్న కిషన్‌రెడ్డి ఏనాడు స్థానిక ప్రజల సమస్యలు పట్టించుకోలేదని అన్నారు. కనీసం నగర అభివృద్ధికి నిధులు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ఎంపీగా ఆశీర్వదించి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే బీఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. దాడులకు భయపడేది లేదని, ప్రజల కోసం అండగా నిలుస్తామని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబు, ముఠా జైసింహా, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు, మైనార్టీ నాయకుడు షరీఫొద్దీన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు..

చిక్కడపల్లి : బీఆర్ఎస్‌కే అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపు ఖాయంని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శుక్రవారం బాగ్ లింగంపల్లిలో సుందరయ్య పార్కులో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, బబ్లూ, కిషన్‌రావు, టెంపుల్ జనార్దన్, నాగభూషణం పాల్గొన్నారు.

సుందరయ్య పార్కులో ప్రచారం చేస్తున్న ముఠా జయసింహ

పద్మారావుగౌడ్‌ను గెలిపించాలి..

కవాడిగూడ : బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని ముఠా జైసింహ అన్నారు. శుక్రవారం ఇందిరాపార్కు వద్ద బీఆర్ఎస్ కవాడిగూడ అధ్యక్ష, కార్యదర్శులు వల్లాల శ్యామ్ యాదవ్, ఎన్‌డీ సాయి కృష్ణ, ఆర్. రాజేశ్ ఆధ్వర్యంలో వాకర్‌లను కలిసి కరపత్రాలను పంచి పద్మారావు ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అధ్యక్షుడు ఆర్. రాంచందర్, వల్లాల రవి యాదవ్, శివ ముదిరాజ్ పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధికి పెద్ద పీట ..

మైనార్టీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం భోలక్‌పూర్‌లోని సుప్రీం హోటల్ వద్ద సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు అధ్యక్షతన కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ సలీం, నాయకులు ముఠా జైసింహా, షరీఫొద్దీన్, మహ్మద్ అలీ, జునేద్ బాగ్దాది, మక్బూల్, జబ్బార్, జహీరోద్దీన్ సమర్, శంకర్ గౌడ్, ప్రవీణ్, చాంద్ పాషా, మున్వర్ చాంద్, వాహెబ్ సాబ్ పాల్గొన్నారు.

పద్మారావుగౌడ్ విజయం ఖాయం

గోల్నాక డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మవెంకటేశ్ తదితరులు

చిక్కడపల్లి, మే 10 : బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపు ఖాయమని మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని పలు బస్తీలలో ఆయన ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్‌కుమార్, కల్యాణ్‌నాయక్, శంకర్‌ముదిరాజ్, మల్లేశ్ పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో డివిజన్‌లో శుక్రవారం మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్ ఆధ్వరంలో డివిజన్‌లోని పలు బస్తీల్లో ప్రచారం చేశారు. ముఠా నరేశ్, నవీన్, రాజు, బన్నీ, జహంగీర్ పాల్గొన్నారు.

నల్లకుంట డివిజన్‌లో ప్రచారం చేస్తున్న మేడి ప్రసాద్, తదితరులు

ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్

నల్లకుంటలో..

అంబర్‌పేట : నల్లకుంట డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్ నేతృత్వంలో శుక్రవారం న్యూ రామాలయం, ప్రశాంత్‌నగర్ తదితర ప్రాంతాల్లో పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయేంద్రసాగర్, గోనె ప్రదీప్‌రావు, భాస్కర్‌గౌడ్, జనార్దన్, ధర్మా రావు, నరేందర్, లావణ్య పాల్గొన్నారు.

గోల్నాక డివిజన్‌లో...

కాచిగూడ : మాజీ సీఎం కేసీఆర్ నగరంలో ప్రతి ఇంటికీ ఉచితంగా మంచినీళ్లను అందించారని గోల్నాక మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మవెంకటేశ్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ డివిజన్‌లోని నెహ్రూనగర్, అడ్డీఖాన్కా తదితర ప్రాంతాల్లో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు టి.పల్లవి, కాలేరు స్వాతి, లక్ష్మి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు అపూర్వ ఆదరణ

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- బాగ్‌అంబర్‌పేటలో ప్రచారం

బాగ్‌అంబర్‌పేటలో ప్రచారం నిర్వహిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, మే 10 : బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో అనూహ్య స్పందన కనిపిస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని ఎరుకలబస్తీ, స్వామి దయానంద్ స్కూల్ లేన్, రెడ్‌బిల్డింగ్ తదితర ప్రాంతాలలో శుక్రవారం కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ పద్మారావుగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అఫ్రోజ్‌పటేల్, పి.గెల్వయ్య, మిర్యాల రవీందర్, టి.రమేశ్, కె.నర్సింగ్‌రావు, నరహరి, కెంచె మహేశ్, మిర్యాల శ్రీను, కోట్ల సంతోష్, కోట్ల రామకృష్ణ, జె. బాల్‌రాజు, శ్రీహరి, సునీల్, గోవిందు అర్జున్, వెంకటరమణ రాజు, టి.కిరణ్‌గౌడ్, శివాజీయాదవ్, మహిళా నాయకురాళ్లు కవితారావు, భారతిరెడ్డి, నిర్మల, అనసూయ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

రవీంద్రభారతి, మే 10 : లోక్‌సభ ఎన్నికల్లో హిందూ ధర్మపరిరక్షణకు కట్టుబడి ఉండే నాయకులకే ఓటువేయాలని సాధుసంతులు పిలుపునిచ్చారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సుదర్శన్ స్వామిజీ, బెనారస్ గురూజీ , మాత పద్మజానంద, విజయ్‌ప్రతాప్ మహారాజ్, గరూజీ జగన్నాథ్ శాస్త్రి, వెంకటేశ్వర ఆచార్య, కాంతేంద్ర స్వామీజీ, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు భోజజనపల్లి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

బేగంబజార్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రోడ్‌షో

అభ్యర్థి మహ్మద్ సమీర్ వలియుల్లా, డాక్టర్ రోహిన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్‌లు మమతా సంతోష్ గుప్తా, పరమేశ్వరిసింగ్, సుభాష్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.

అబిడ్స్, మే 10 : ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహ్మద్ సమీర్ వలియుల్లాకు మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోడ్‌షో ద్వారా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బేగంబజార్ ఛత్రి చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో మజ్లిస్, బీజేపీ పార్టీలను డించాలని కోరారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మందడి అనిల్‌కుమార్‌యాదవ్, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్

తాళ్లగడ్డ జైన్ మందిర్‌లో అక్షయ తృతీయ

తాళ్లగడ్డలోని జైన్ మందిర్‌లో నిర్వహించిన అక్షయ తృతీయ పర్ణ మహోత్సవ్‌లో పాల్గొన్న మహిళా భక్తులు

కార్వాన్, మే10 : అక్షయ తృతీయను పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా ఉన్న జైన మతస్తుల అధ్వర్యంలో శుక్రవారం తాళ్లగడ్డలోని జైన్ మందిర్‌లో వేడుకలను నిర్వహించారు. ఏడాది కాలంగా రోజు విడిచి రోజు ఉపవాస దీక్ష చేసిన 108 మంది జైనులు అక్షయ తృతీయను అక్షయ పర్ణ మహోత్సవ్‌గా పేర్కొంటూ 19 ఏండ్ల వయసున్న యువతీయువకుల నుంచి 86 ఏండ్ల ముసలి వాళ్ల వరకు ఉపవాస దీక్షలో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరంతా శుక్రవారం తాళ్లగడ్డలోని జైన్ మందిర్‌కు బ్యాండు, మేళాలతో ఊరేగింపుగా చేరుకొని పూజలు నిర్వహించి ఉపవాస దీక్ష విరమించారు. ఈ సందర్భంగా స్థానికంగా పండుగ వాతావరణం నెలకొంది.

బసవేశ్వరుడి జయంతి ఉత్సవాలు

కవాడిగూడ, మే 10: సమసమాజ స్థాపన కోసం బసవేశ్వర కృషి చేసినట్లు సికింద్రాబాద్ వీరశైవ సమాజ్ అధ్యక్షుడు మాడపు వీరమల్లేశ్, ప్రధాన కార్యదర్శి కోట గుండప్ప అన్నారు. కర్ణాటకలో అనుభవ మండపం నిర్మాణం చేసి అన్ని వర్గా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్లు తెలిపారు. శుక్రవారం ట్యాంక్‌బండ్‌పై ఉన్న మహాత్మా బసవేశ్వర విగ్రహం వద్ద సికింద్రాబాద్ వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో బసవేశ్వరుడి 891 వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, ఆర్. విశ్వేశ్వరయ్య, బద్రీ ఈశ్వరమ్మ, హనుమంతు, గౌరీశంకర్, శివకుమార్, లింగం, సికింద్రాబాద్ వీరశైవ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

రవీంద్రనాథ్ ఠాకూర్‌కు ఘన నివాళి

ముషీరాబాద్, మే 10 : చిక్కడపల్లి త్యాగరాయగాన సభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా శుక్రవారం విశ్వకవి, సాహితీవేత్త రవీంద్ర నాథ్ ఠాగూర్ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీకిరణం పత్రికా సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొని రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాయకుడు టీవీ రావు, భమిడి ఉష తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

జాబ్‌మేళాకు హాజరైన విద్యార్థినులు

సుల్తాన్‌బజార్,మే 10 : విద్యార్థినులకు ఉపాధిని కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు ఇందిరాప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. వరలక్ష్మి అన్నారు. శుక్రవారం కళాశాల టీఎస్‌కేసీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాలో టీమ్ లీజ్, ఫ్లిప్‌కార్ట్, అపోలో ఫార్మసీ, టీఎస్‌వీ ఇంజినీర్, అనుదీప్ ఫౌండేషన్, మ్యాజిక్‌బస్ ఇండియా సంస్థలు పాల్గొని కళాశాలలోని బీఏ, బీకాం, బీబీఏ, బీఎస్సీ, ఫిజికల్ సైన్స్, లైఫ్ సైన్సెస్‌ల మూడవ సంవత్సరం విద్యార్థినులకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. మేళాలో మొదటి దశ పూర్తయిందని, హెచ్‌ఆర్ రౌండ్ ఇంటర్వ్యూ అనంతరం రెండు రోజుల్లో ఫలితాలను విడుదల చేస్తామని ఆమె తెలిపారు. సంస్థల ప్రతినిధులు అజయ్, రెహమాన్, రోహిత్, అక్బర్, అరవింద్, రవితేజ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

దానం నాగేందర్‌కు మద్దతుగా ప్రచారం

అబిడ్స్, మే 10 : సికింద్రాబాద్ పార్లమెంట్ నియోకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు తోనే సుందరవనంగా మారుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి. హనుమంతరావు, రాష్ట్ర ఫిషరీస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం వారు సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఐదేండ్లు కేంద్రమంత్రిగా, సికింద్రాబాద్ ఎంపీగా ఉన్న కిషన్‌రెడ్డి ఏ ఒక్క రోజు కూడా పార్లమెంట్ పరిధిలో పర్యటించలేదని అన్నారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసిన కిషన్‌రెడ్డిని ఓడించి దానం నాగేందర్‌కు ప్రజలు పట్టం కట్టాలని అన్నారు.

ఖర్గేకు సన్మానం

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మందడి అంజన్‌కుమార్ యాదవ్ ఘనంగా సన్మానించారు. నగరానికి విచ్చేసిన ఆయనను అంజన్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎంపీ స్థానాలలో విజయం సాధించడం ఖాయమన్నారు. – అబిడ్స్, మే 10

మద్యం దుకాణాల్లో ఎక్సైజ్ తనిఖీలు

మెహిదీపట్నం, మే 10: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మద్యం దుకాణాలలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని గోల్కొండ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రావణి తెలిపారు. శుక్రవారం గోల్కొండ ఎక్సైజ్ పోలీసులు లంగర్‌హౌస్, గుడిమల్కాపూర్, మెహిదీపట్నం ప్రాంతాల్లో మద్యం దుకాణాలు, బార్లను తనిఖీ చేశారు. ఎస్ఐలు ఇబ్రహీంపోషా, షఫీ మియా సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే హైదరాబాద్ అభివృద్ధి సాధ్యం

- హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్

జుమ్మెరాత్ బజార్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న హైదరాబాద్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అబిడ్స్,మే 10 : హైదరాబాద్ నగర అభివృద్ధి కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని జనం నీరాజనాలు పలుకుతున్నారని బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం పార్లమెంట్ పరిధిలోని గోషామహల్ నియోజకవర్గం జుమ్మెరాత్ బజార్‌లో బైక్ ర్యాలీని ప్రారంభించి బేగంబజార్, జాంబాగ్, గన్‌ఫౌండ్రీ డివిజన్ పరిధిలలోని చుడిబజార్, గోషామహల్, ఇసామియాబజార్, గౌలిగూడ చమాన్ వరకు అధిక సంఖ్యలో భారీగా బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం ఏ ప్రభుత్వ పాలనలో జరుగలేదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

కార్వాన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను గెలిపించాలని ప్రచారం

మెహిదీపట్నం : హైదరాబాద్ లోక్‌సభకు ఎంపీ గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం కార్వాన్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు గున్నాల రంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. నాయకులు సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్, సత్యం, శివరాత్రి రాములు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌కు మద్దతుగా గుడిమల్కాపూర్ డివిజన్‌లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గత పదేండ్లలో మాజీ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని, కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్, జ్యోతి, మంజుల, శ్రీకాంత్ పాల్గొన్నారు.– కార్వాన్

గోషామహల్‌లో ఎంఐఎం ప్రచారం

ఆబిడ్స్,మే 10 : గోషామహల్ నియోజకవర్గం జ్ఞాన్‌బాగ్ కాలనీలో శుక్రవారం ఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ ఎంపీగా తనను గెలిపించాలని ఓటర్లను అసదుద్దీన్ ఒవైసీ కోరారు. ప్రచారంలో ఎమ్మెల్సీ రహమత్ బేగ్ ఖాద్రి,ఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఖాదర్‌బాగ్‌లో కార్వాన్ ఎమ్మెల్యే ప్రచారం

కార్వాన్ నియోజకవర్గంలో ఎంఐఎంపార్టీ ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తుంది. శుక్రవారం పార్టీ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ తరపున కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ నానల్‌నగర్ డివిజన్‌లోని ఖాదర్ బాగ్, ఫ్లోర్‌మిల్, ఇందిరానగర్ ప్రాంతాల్లో కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, నాయకులు మహ్మద్ షబ్బీర్ ఖాన్ వజీ ఉజ్జమాసిద్ధికీలతో కలిసి ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. – మెహిదీపట్నం

పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ప్రచారం



అడిక్‌మెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భోలక్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు రవీంద్ర, తదితరులు

ముషీరాబాద్, మే 10 : బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ అడిక్‌మెట్ డివిజన్ నాయకులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడిక్‌మెట్, రాంనగర్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించి తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవియాదవ్, సురేందర్, నేత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ పార్కు వద్ద బీఆర్ఎస్ మహిళా నేతలు రజిని, హేమలతారెడ్డి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం..

కవాడిగూడ : భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ నగర నాయకుడు రవీంద్ర కోక అధ్వర్యంలో పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు భూతాములు ఆంజనేయులు, కొమ్ము రాజేశ్, రాజ మౌళిగౌడ్, రాముగౌడ్, కిరణ్, భరత్, చినుకు తదితరులు పాల్గొన్నారు.

సుందర్‌నగర్‌లో...

కాచిగూడ : బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకుడు సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం గోల్నాక డివిజన్‌లోని సుందర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.

బీజేపీ ప్రచారం

ఎన్నికల ప్రచారంలో భాగంగా అడిక్‌మెట్ డివిజన్ రాంనగర్ గుండు వద్ద ర్యాలీ నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు గానుగపాటి సూర్యనారాయణ శర్మ, ర్యాగటి నరేశ్, సుబ్రమణ్యం, కౌండిన్య ప్రసాద్, సాయికృష్ణయాదవ్, జగదీశ్ తదితరులు. – ముషీరాబాద్

ప్రజలను మోసం చేస్తున్న మజ్లిస్ పార్టీని నమ్మొద్దు..

ప్రచారం చేస్తున్న కాట్రగడ్డ ప్రసూన

అబిడ్స్, మే 10 : 40 సంవత్సరాలుగా ప్రజలను మోసం చేస్తున్న మజ్లిస్ పార్టీ మాయ మాటలను ప్రజలు నమ్మ వద్దని మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన అన్నారు. ఈ